APTEL/26A5612

# తెలుగు స్వరం

సామాన్యుడి గుండె చప్పుడు — తెలుగు దినపత్రిక

అనంతపురం | సోమవారం 21 సెప్టెంబర్ 2026 | సంపుటి : 1 | సంచిక : 83 | ఎడిటర్ : బీరే ఈశ్వరయ్య | పేజీలు : 8 | వెల : 2/-

## రూ.3,200 కోట్ల ముడుపులు ఎవరివి?



- సత్యప్రసాద్ వాంగ్మూలంపై జగన్ ఎందుకు స్పందించడంలేదు?
- గత వైసీపీ ప్రభుత్వ మద్యం విధానంపై మంత్రి పార్థసారథి తీవ్ర ఆరోపణలు
- రూ.3,200 కోట్ల మద్యం కుంభకోణంపై జగన్ రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్
- కీలక అధికారి సత్యప్రసాద్ వాంగ్మూలంతో కుంభకోణం గుట్టు రట్టయిందని వెల్లడి
- డిజిటల్ చెల్లింపులు రద్దు చేసి నగదు లావాదేవీలతో భారీ అవినీతికి పాల్పడ్డారని ఆరోపణ
- కూటమి ప్రభుత్వంలో పారదర్శక మద్యం విధానం అమలు చేస్తున్నామని స్పష్టీకరణ

3

## యాక్షన్ ప్లాన్ తయారు చేయండి

- సమీక్షలో అధికారులకు సీఎం చంద్రబాబు ఆదేశం
- ఎల్ నినో ప్రభావాన్ని ముందే అంచనా వేసుకున్నాం..
- ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేయాలి
- ఎల్ నినో ప్రభావం, ప్రభుత్వ కార్యాచరణపై సీఎం చంద్రబాబు సమీక్ష
- రైతులను ఆదుకోవడం, నిత్యావసరాల ధరల నియంత్రణే ప్రధాన లక్ష్యం
- బియ్యం, ఉల్లి, పామాయిల్, కందిపప్పు ధరలు అదుపులో ఉంచాలని ఆదేశం
- డిమాండ్‌కు తగిన పంటల సాగు, వర్షాధార వ్యవసాయాన్ని ప్రోత్సహించాలని సూచన
- విపత్తును ఎదుర్కొనేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని దిశానిర్దేశం



**అమరావతి**

ఎల్ నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు బియ్యం, ఉల్లి, పామాయిల్, కందిపప్పు ధరలను అదుపులో పెట్టాలంటూ అధికారులకు సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు. ఆదివారం సీఎం చంద్రబాబు టెలీకాన్ఫరెన్సు లో అధికారులతో మాట్లాడు తూ హైరిస్క్ ఆర్ఎస్కే పరిధిలోని హార్టికల్చర్ పంటలను ఆదుకునేందుకు ఇచ్చే నిధులను సద్వినియో గం చేసుకోవాలని ముఖ్యమంత్రి సూచన. డిమాండ్ ఆధారిత పంటల సాగుపై ఫోకస్ పెట్టాలన్న సీఎం చంద్రబాబు. ఎల్ నినో ప్రభావాన్ని తట్టుకునేలా తాత్కాలిక, మధ్యంతర ప్రణాళి కలతో వెళ్లాలని ముఖ్యమంత్రి సూచన. ఎల్ నినో పరిస్థితులను ముందుగానే అంచనా వేసుకున్నాం. ముందుగానే సిద్ధం చేసుకున్న యాక్షన్ ప్లాన్ ప్రకారం ప్రతి ఒక్కరూ - మిగతా3లో

### మనవాళ్లు చైనాకు పట్టుబడ్డప్పుడు నా పనైపోయిందనుకున్నా



- యువ ఐపీఎస్ అధికారిగా ఉన్నప్పటి ఘటనను గుర్తుచేసుకున్న దోభాల్
- ఆయన పంపిన నిఘా బృందాన్ని చైనా సైన్యం అదుపులోకి తీసుకుంది
- ఈ ఘటనతో తన కెరీర్ ముగిసిపోయిందని భావించినట్లు వెల్లడి
- హెడ్ క్వార్టర్స్ ఇచ్చిన తప్పుడు మ్యాపుల వల్లే సమస్య తలెత్తిందని విచారణలో తేలింది
- ఐఐటీ రూర్కీ స్నాతకోత్సవంలో పాత జ్ఞాపకాలను పంచుకున్న దోభాల్

### తేజస్‌లో ప్రయాణించిన భారత్.. జపాన్ ఎయిర్‌ఫోర్స్ చీఫ్‌లు

- ఆకట్టుకున్న ఇరుదేశాల సైనిక విన్యాసాలు
- జోధ్‌పూర్‌లో భారత్- జపాన్ సైనిక విన్యాసాలు
- ఈ విన్యాసాలలో భారత్ తరపున పాల్గొన్న తేజస్, సుకోయ్-30ఎంకేఐ, రఫేల్.. జపాన్ నుంచి పాల్గొన్న ఎఫ్-2ఏ ఫైటర్ జెట్

2



### విద్యాశాఖలో రాజకీయాలకు చోటులేదు




- 'నో పాలిటిక్స్ ఇన్ స్కూల్స్' అమలు: మంత్రి లోకేశ్
- విలువల విద్యపై విద్యార్థులకు దిశానిర్దేశం
- సాంకేతికతకు భారతీయ విలువలు తోడైతే, ప్రపంచ విజేతలుగా ఎదగొచ్చు
- పిల్లల్లో చిన్నప్పటి నుంచే పెద్దలను, మహిళలను గౌరవించడం గెలుపు, ఓటములను సమానంగా స్వీకరించడం నేర్పించాలి
- ఈ ఏడాది లక్షా పది వేల మంది విద్యార్థులు ప్రైవేట్ నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో చేరారు
- ఇంటర్‌లోనూ పది వేల అడ్మిషన్లు పెరిగాయి
- యూనిఫాం, పుస్తకాలు, బ్యాగులు, బెల్టులు, షూస్‌లో రాజకీయ పార్టీ రంగులు లేకుండా చర్యలు తీసుకున్నాం

### విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేసిన బీజేపీ, ఆర్ఎస్ఎస్



- విద్యార్థులకు అండగా రాహుల్: కాంగ్రెస్
- విద్యార్థులను అణచివేస్తున్న వ్యవస్థ వెనుక ఉన్నది బీజేపీ ఆర్ఎస్ఎస్ వాళ్లేనని కాంగ్రెస్ ఆరోపణ
- విద్యా వ్యవస్థను గుల్లగా మార్చి, అవినీతిమయం చేశారని విమర్శ

2

## అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ రెండూ ముఖ్యమే



- గ్రే గ్రోత్ నుంచి గ్రీన్ గ్రోత్ వైపు పయనం
- ఇప్పుడు మరో చక్కటి నగరాన్ని నిర్మించే అవకాశం దేవుడు నాకు ఇచ్చాడు: బెంగళూరులో చంద్రబాబు
- బెంగళూరులో 'ది ఎర్త్ సెంటర్' ప్రారంభోత్సవం
- కర్ణాటక సీఎం డీకే శివకుమార్‌తో కలిసి పాల్గొన్న సీఎం చంద్రబాబు
- గ్రే గ్రోత్ నుంచి గ్రీన్ గ్రోత్ వైపు వెళ్లాలని పిలుపు
- పర్యావరణ హిత నగరంగా అమరావతి నిర్మాణం చేపడతామని వెల్లడి

**బెంగళూరు**

బెంగళూరులోని వైట్ ఫీల్డ్ లో ఆదివారం జరిగిన 'ది ఎర్త్ సెంటర్ – విష్టా స్పేసెస్' ప్రారంభోత్సవంలో ఏపీ సీఎం చంద్రబాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కర్ణాటక ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌తో కలిసి చంద్రబాబు ఈ భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రిగా సైబరాబాద్ నగరాన్ని అభివృద్ధి చేశాను. ఇప్పుడు అమరావతి రూపంలో మరో చక్కటి నగరాన్ని నిర్మించే అవకాశం నాకు దేవుడు ఇచ్చాడు" అని అన్నారు. ప్రకృతి, సాంకేతికత, ఆధునిక మౌలిక వసతులతో అమరావతిని భవిష్యత్ తరాలకు అనువైన, పర్యావరణ హిత నగరంగా తీర్చిదిద్దుతున్నామని ఆయన స్పష్టం చేశారు. ప్రపంచం ఇప్పుడు 'గ్రే గ్రోత్' నుంచి 'గ్రీన్ గ్రోత్' వైపు దృష్టి సారించాల్సిన తరుణం ఆసన్నమైందని చంద్రబాబు పిలుపునిచ్చారు. - మిగతా3లో

### ఓట్ల తొలగింపు వెనుక అమిత్ షా ఉన్నారు



ఎస్ఐఆర్ ప్రక్రియపై కాంగ్రెస్ తీవ్ర విమర్శలు

### యూపీలోని వీధుల్లో నడిచే మహిళను వేధించే సాహసం ఎవరూ చేయరు

- వీధిలో నడిచే ఆడపిల్లను వేధించే సాహసం ఎవరైనా చేస్తారా? అలా చేస్తే మరణ శాసనం రాసుకున్నట్లే
- యూపీలో మహిళల భద్రతపై ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ కీలక వ్యాఖ్యలు
- తన హయాంలో మతపరమైన అశాంతి పూర్తిగా తొలగిపోయింది



2

## పెనుకొండలో కాపు భవన్ నిర్మాణానికి రూ.2 కోట్ల నిధులు మంజూరు

పెనుకొండ సెప్టెంబర్ 19 తెలుగు స్వరం



పెనుకొండలో కాపు భవన్ నిర్మాణానికి రూ.2 కోట్ల నిధులు మంజూరు కావడంతో కాపు సామాజిక వర్గం ప్రతినిధులు రాష్ట్ర మంత్రి సవితమ్మను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. తమ విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకుని కాపు భవన్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయించేందుకు మంత్రి సవిత చేసిన కృషికి వారు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ పెనుకొండ నియోజకవర్గ అభివృద్ధితో పాటు అన్ని సామాజిక వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. కాపు భవన్ నిర్మాణానికి సంబంధించిన నిధుల మంజూరు ఉత్తర్వుల (+హ) ప్రతులను కాపు ప్రతినిధులకు అందజేశారు. కాపు విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని విదేశీ విద్యకు అవకాశాలు కల్పించడంతో పాటు, జుబొ వర్గాలకు 5 శాతం రిజర్వేషన్ల వంటి అంశాలపై కూడా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను మంత్రి వివరించారు. త్వరలో పెనుకొండలో శ్రీకృష్ణదేవరాయల ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు మంత్రి సవిత తెలిపారు. శ్రీకృష్ణదేవరాయల చారిత్రక వారసత్వాన్ని భావితరాలకు పరిచయం చేసేలా కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు. అలాగే గోరంట్లలో సొంత నిధులతో శ్రీకృష్ణదేవరాయల కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి వెల్లడించారు. చారిత్రక వైభవాన్ని ప్రతిబింబించేలా విగ్రహ ఏర్పాటుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.
ఈ కార్యక్రమంలో కాపు సామాజిక వర్గం నాయకులు, ప్రతినిధులు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.


# తెలుగు స్వరం

సామాన్యుడి గుండె చప్పుడు

## రాయల సీమ

అనంతపురం జిల్లా/ సత్యసాయి (పుట్టపర్తి) జిల్లా




# ఎన్నిక ఏదైనా... "కాషాయం" కచ్చితంగా పోటీ..!!

....త్వరలో జరగబోయే ప్రతి ఎన్నికల్లో బీజేపీ పోటీలో ఉంటుంది.

-- పెనుకొండ మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ పోటీ.

-- పోటీకి సిద్ధంగా బీజేపీ కార్యకర్తలు ఉండాలి.

-- బీజేపీ జిల్లా అధ్యక్షులు జీఎం శేఖర్

-- యువనాయకులు పార్థ ఆధ్వర్యంలో 150 కుటుంబాలు బీజేపీలోకి చేరిక.





సోమందేపల్లి, సెప్టెంబర్ 20,తెలుగు స్వరం:

రాష్ట్రంలో త్వరలో జరిగే ప్రతి ఎన్నికాల్లోనూ బీజేపీ కార్యకర్తలు పోటీకి సిద్ధంగా ఉంటారని బీజేపీ శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షులు జీఎం శేఖర్ పేర్కొన్నారు. ఆదివారం సోమందేపల్లి లోనీ శ్రీ లక్ష్మి వెంకటేశ్వర కళ్యాణ మండపంలో బీజేపీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా జిల్లా ఇంచార్జ కు నీలకంఠం, జిల్లా ప్రధాన కార్యదర్శి తలమర్ల హరికృష్ణ గౌడ్ పాల్గొన్నారు. మండల అధ్యక్షుడు మంజునాథ్ అధ్యక్షతన - మిగతా3లో



# ఎలాంటి ఆటంకాలు లేకుండా.... లోకేష్ పర్యటన సాగాలి..!!

.....మంత్రి నారా లోకేష్ పర్యటన భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ

....రాప్తాడులో పలు ప్రాంతాలను పరిశీలించిన ఎస్పీ జగదీష్

....కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే పరిటాల సునీత, జిల్లా అధ్యక్షుడు ఎంఎస్ రాజు, పరిటాల శ్రీరామ్

....బందోబస్తు, ట్రాఫిక్ మళ్లింపుపై ఎస్పీ సూచనలు

...అన్ని విభాగాలతో సమన్వయం ఏర్పాటు చేస్తున్నామన్న సునీత, శ్రీరామ్



**రాప్తాడు సెప్టెంబర్ 20 తెలుగు స్వరం.** ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాప్తాడు పర్యటన నేపథ్యంలో జిల్లా ఎస్పీ జగదీష్ భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. ఈనెల 22న ఎన్టీఆర్, పరిటాల రవి కాంశ్య విగ్రహాల ఆవిష్కరణకు మంత్రి నారా లోకేష్ రానున్నారు. ఈ నేపథ్యంలోజిల్లా ఎస్పీ జగదీష్ రాప్తాడులోని పలు ప్రాంతాలను పరిశీలించారు. రాపాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్, శ్రీ సత్యసాయి జిల్లా టీడీపీ అధ్యక్షుడు ఎంఎస్ రాజులతో ఆయన ఏర్పాట్లను పరిశీలించారు. విగ్రహాల ఆవిష్కరణ, కార్యకర్తల సమావేశ ప్రాంగణం, భోజన ఏర్పాటు, వాహనాల పార్కింగ్ ప్రదేశాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.?ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ జగదీష్ మాట్లాడుతూ.. మంత్రి పర్యటన నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా కార్యక్రమానికి భారీగా ప్రజలు, పార్టీ శ్రేణులు తరలివచ్చే అవకాశం ఉన్నందున రాకపోకలకు ఆటంకం కలగకుండా ట్రాఫిక్ మళ్లింపులు, పార్కింగ్ ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించినట్లు చెప్పారు. ఎమ్మెల్యేలు పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్, ఎమ్.ఎస్.రాజు మాట్లాడుతూ విగ్రహాల ఆవిష్కరణ మహోత్సవాన్ని దిగ్విజయం చేసేందుకు అన్ని విభాగాల అధికారుల సమన్వయంతో ఏర్పాట్లు వేగవంతం చేస్తున్నామని వెల్లడించారు. ఇప్పటికే ఏర్పాట్లన్నీ పూర్తి చేశామన్నారు. ఈ కార్యక్రమానికి వేలాదిగా కార్యకర్తలు, అభిమానులు తరలిరానున్న నేపథ్యంలో అందుకు తగిన విధంగా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు...



# వ్యవసాయం తర్వాత...దేశానికి "పట్టు"... "పట్టు" పరిశ్రమే..!!

పట్టు పరిశ్రమలో ఆదాయ అవకాశాలు మెరుగుపరుస్తాం.

కర్ణాటక రాజధానిలో....77వ కేంద్ర సిల్క్ బోర్డు వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు

బెంగళూరు సదస్సులో పాల్గొన్న.....అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ

ముఖ్యఅతిథిగా హాజరైన.. కేంద్రమంత్రి గిరి రాజ్ సింగ్.

**అనంతపురం డెస్క్ (బెంగళూరు) సెప్టెంబర్ 20 తెలుగు స్వరం.**






-కర్ణాటక రాజధాని బెంగళూరులోని డా.బాబు రాజేంద్ర ప్రసాద్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్‌లో ఆదివారం నిర్వహించిన కేంద్ర సిల్క్ బోర్డు 77వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకల్లో కేంద్ర సిల్క్ బోర్డు సభ్యులు, అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి కేంద్ర జౌళి శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్ , కేంద్ర సూక్ష్మ, చిన్న మరియు మధ్యతరహా పరిశ్రమలు , కార్మిక ఉ ఉపాధి శాఖ సహాయ మంత్రి శోభా కరంద్లాజే ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ దేశంలో పట్టుగూళ్ల ఉత్పత్తిని విస్తృతస్థాయిలో పెంచి, ప్రపంచంలోనే మన దేశాన్ని పట్టు ఉత్పత్తిలో అగ్రగామిగా నిలిపేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. పట్టు రైతుల సమస్యలను తెలుసుకుని, వారికి అవసరమైన సహాయం అందించేందుకు కట్టుబడి ఉన్నామని తెలిపారు. పట్టు పరిశ్రమ అభివృద్ధితో రైతులకు మెరుగైన ఆదాయ అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తామని స్పష్టం చేశారు.

# యాక్షన్ ప్లాన్ తయారు చేయండి

-మొదటిపేజీ తరువాయి

పని చేయాలి. ఎల్ నినో ప్రభావం కేవలం రైతుల మీదే కాదు... అన్ని వ్యవస్థలపై పడుతుంది. ఎల్ నినో బారి నుంచి రైతులను కాపాడే ప్రయత్నం చేస్తూనే... ధరలు పెరగకుండా చర్యలు తీసుకోవాలి. డిమాండ్ కు అనుగుణంగా వివిధ పంటలు సాగు చేయాలి. పంటల బీమా చేయించాం... పంట నష్టం సంభవిస్తే.. బీమా మొత్తం రైతులకు దక్కేలా చేయాలి. బియ్యం, ఉల్లి, పామాయిల్, కందిపప్పు వంటి నిత్యావసరాల ధరలను కంట్రోల్ చేయాలి. గోడౌన్లలో బియ్యం నిల్వలు ఎంత మేరకు ఉన్నాయో పరిశీలించాలి.

బియ్యం ధరలను అదుపులో ఉంచేందుకు బియ్యం నిల్వలను మార్కెట్టులోకి వదిలేలా చర్యలు తీసుకోవాలి.

ప్రస్తుతం ఉల్లి ధరలను కంట్రోల్ చేసేందుకు వివిధ ప్రాంతాల నుంచి ఉల్లిని కొనుగోలు చేస్తున్నాం.

రానున్న కాలంలో ఉల్లికి ఉన్న డిమాండ్ కు అనుగుణంగా ఉల్లి సాగును ప్రోత్సహించాలి. ఇక పామాయిల్, కందిపప్పు ధరలను అదుపులో పెట్టేలా ఇప్పటికే తీసుకున్న నిర్ణయాలను త్వరితగతిన అమలు చేయాలి. కిచెన్ గార్డెన్లను ప్రోత్సహించండి... స్వయం సహాయక బృందాల ద్వారా కిచెన్ గార్డెన్ల ద్వారా కూరగాయలు పండించేలా చూడాలి. కిచెన్ గార్డెన్లను ప్రోత్సహించి... వ్యవస్థీకృతం చేయగలిగితే కూరగాయల ధరలు అదుపులో ఉంటాయి. కేంద్ర ప్రభుత్వం కొన్ని పంటలకు కనీస మద్దతు ధర అందిస్తుంది... దీనిపై కేంద్రంతో సమన్వయం చేసుకోండి. విపత్తులు సంభవించినప్పుడు ఆ ప్రభావం ప్రజలపై పడకుండా చూడటం ప్రభుత్వాల బాధ్యత. అధికారుల నిర్లక్ష్యం కారణంగా రైతులు, వినియోగదారులు ఇబ్బంది పడే పరిస్థితి రాకూడదు. ఎల్ నినో విపత్తును సవాలుగా స్వీకరించాలి.



ప్రజా ప్రతినిధులు, అధికార యంత్రాంగం, రైతు, సాగు నీటి సంఘాలు సమన్వయంతో పని చేయాలి. కొన్ని రోజులుగా వర్షాలు పడుతున్నాయి.. ఇలా పడుతున్న వర్షాలను సద్వినియోగం చేసుకోవాలి. వర్షాధార పంటలు, ప్రకృతి వ్యవసాయానికి అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలి.

కొన్ని ప్రాంతాల్లో ఉద్యాన పంటలపై హై రిస్క్ ఉంది... ఈ ఉద్యాన పంటలను కాపాడేందుకు రూ.190 కోట్లు కేటాయించాం.. ఆ నిధులను సద్వినియోగం చేసుకోవాలి. ప్రతి ఒక్కరికీ తాగునీటిని అందించాలి. పశువులకు నీటిని అందించడంతోపాటు.. పశుగ్రాసం అందేలా చూడాలి. డిమాండ్ కు అనుగుణంగా పంటలను సాగు చేయడం.. పశుగ్రాసం పెంచడం.. మల్చింగ్ కోసం విత్తనాలు జల్లడం వంటివి చేయాలి. పచ్చదనం ఎంత మాత్రం తగ్గకుండా చర్యలు తీసుకోవాలి. వీబీ జీ రామ్ జీ పనులను అనుసంధానం చేసుకుంటూ జలధార కార్యక్రమాన్ని ముమ్మరంగా చేపట్టాలి. రాష్ట్ర వ్యాప్తంగా 50.7 శాతం మేర లోటు వర్షపాతం నమోదైంది.

ప్రకాశం, అన్నమయ్య, సత్యసాయి జిల్లాల్లో అత్యధిక లోటు వర్షపాతం కన్పిస్తోంది. రాష్ట్ర వ్యాప్తంగా ఖరీఫ్ సీజన్లో 30.84 లక్షల హెక్టార్లల్లో సాగు చేయాల్సి ఉండగా... ఎల్ నినో కారణంగా 79 శాతం భూముల్లో సాగు పనులు మొదలు పెట్టారు.

పప్పు ధాన్యాల సాగు మెరుగ్గా ఉన్నా... నూనె గింజల సాగు తక్కువగా ఉంది. కర్నూలు, నంద్యాల, అనంతపురం జిల్లాల్లోని పంటలపై ఎల్ నినో ప్రభావం ఎక్కువగా కన్పిస్తోంది.

ఇప్పటికే సిద్దం చేసుకున్న కంటింజెన్సీ ప్లాన్ ను సమర్థవంతంగా అమలు చేయాలి. 5.21 లక్షల హెక్టార్లకు పప్పు ధాన్యాలు, చిరుధాన్యాలు, పచ్చిరొట్ట ఎరువులు సరఫరా చేశాం.

1.31 లక్షల క్వింటాళ్ల విత్తనాలను 80 శాతం సబ్సిడీతో సరఫరా చేశాం. ఖరీఫ్ కంటింజెన్సీ ప్రణాళిక కోసం రూ. 60 కోట్లు సిద్దం చేసుకున్నాం. అధికారులు క్రమం తప్పకుండా క్షేత్ర స్థాయి పర్యటనలు చేయాలి.

స్థానిక ఎన్నికలు ఉన్నప్పటికీ ప్రజా ప్రతినిధులు ఎల్ నినో అంశంపై గ్రామాల్లో ఎక్కువగా పర్యటించి రైతుల్లో అవగాహన పెంచాలి. పప్పు ధాన్యాలు, చిరు ధాన్యాల సాగును ప్రోత్సహించడంతో పాటు... డిమాండ్ ఎక్కువగా ఉన్న పంటలను సాగు చేసేలా రైతుల్లో అవగాహన పెంచాలి.

వర్షాభావ పంటల సాగు.. వాటి వల్ల కలిగే ప్రయోజనాలను రైతులకు వివరించాలనీ సూచించారు.

# రూ.3,200 కోట్ల ముడుపులు ఎవరివి?

గత వైసీపీ ప్రభుత్వ హయాంలో అమలు చేసిన మద్యం విధానం ద్వారా వేల కోట్ల రూపాయల అవినీతికి పాల్పడటమే కాకుండా, విషతుల్యమైన మద్యాన్ని అమ్మి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడారని గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి తీవ్రంగా ధ్వజమెత్తారు. రూ.3,200 కోట్ల భారీ మద్యం కుంభకోణంపై, కీలక అధికారి సత్యప్రసాద్ వెల్లడించిన అంశాలపై గొడ్డలి పార్టీ అధ్యక్షుడు జగన్ రెడ్డి ప్రజలకు సమాధానం చెప్పి తీరాలని ఆయన డిమాండ్ చేశారు. ఆదివారం మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రి పార్థసారథి మాట్లాడుతూ.. గత ప్రభుత్వ అక్రమాలను, దోపిడీని తీవ్రంగా ఎండగట్టారు. వైసీపీ పాలనలో వ్యవస్థలన్నింటినీ నిర్వీర్యం చేసి, అధికారులను ఒత్తిడికి గురిచేసి అక్రమాలకు పాల్పడ్డారని ఆయన ఆరోపించారు.

మద్యం విధానంలో భాగంగా సుమారు రూ.3,200 కోట్ల ముడుపులు చేతులు మారినట్లు రాష్ట్ర బేవరేజెస్ కార్పొరేషన్ మాజీ ఓఎస్డీ సత్యప్రసాద్ కోర్టుకు ఇచ్చిన వాంగ్మూలంలో పేర్కొన్నారని మంత్రి పార్థసారథి తెలిపారు. ఈ కుంభకోణానికి సంబంధించిన కీలక నిర్ణయాలన్నీ అప్పటి ముఖ్యమంత్రి నివాసమైన తాడేపల్లి ప్యాలెస్‌లోనే తీసుకున్నారని సత్యప్రసాద్ చెప్పినట్లు వార్తలు వస్తున్నాయని తెలిపారు. "నిజాలు బయటపెడుతున్న సత్యప్రసాద్ మానసిక స్థితి సరిగా లేదని వైసీపీ నేతలు ప్రచారం చేస్తున్నారు. తమకు అనుకూలంగా



ఉన్నప్పుడు ఆయన ఆరోగ్యంగా ఉన్నట్లేనా? ఇప్పుడు వాస్తవాలు వెల్లడిస్తుండటంతోనే ఇలాంటి ముద్ర వేసి అసలు అంశాన్ని పక్కదారి పట్టించాలని చూస్తున్నారు. ఈ తప్పుడు ప్రచారాలు ఆపి, ఆరోపణలకు సూటిగా సమాధానం చెప్పాలి" అని పార్థసారథి సవాల్ విసిరారు.

**నగదు లావాదేవీల వెనుక మర్మమేంటి?**

ప్రభుత్వ మద్యం దుకాణాల్లో డిజిటల్ చెల్లింపులను పూర్తిగా తొలగించి, కేవలం నగదు లావాదేవీలనే ప్రోత్సహించడం వెనుక ఉన్న మర్మమేంటని పార్థసారథి ప్రశ్నించారు. "కోట్లాది రూపాయల మద్యం విక్రయాలు నగదు రూపంలోనే జరగాలని ఎందుకు ఆదేశించారు? ఆ డబ్బు ఎక్కడికి వెళ్లింది? కొత్త బ్రాండ్లను ప్రవేశపెట్టడం, మాన్యువల్ విధానంలో ఆర్డర్లు కేటాయించడం వంటి చర్యలన్నీ అవినీతి కోసమే" అని ఆయన ఆరోపించారు. మద్యం రవాణా కాంట్రాక్టులను కూడా జిల్లా స్థాయి నుంచి రాష్ట్ర స్థాయికి కేంద్రీకరించి, రేట్లు పెంచి తమ అనుయాయులకు కట్టబెట్టారని విమర్శించారు. మద్యం దుకాణాల్లో సిబ్బంది నియామకాలు, వారి జీతాల చెల్లింపుల్లోనూ భారీగా అక్రమాలు జరిగాయని ఆయన పేర్కొన్నారు.

**ప్రజల ఆరోగ్యంతో చెలగాటం**

2019 ఎన్నికలకు ముందు సంపూర్ణ మద్య నిషేధం అని హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చాక నాసిరకం మద్యాన్ని అమ్మి ప్రజల ఆరోగ్యాన్ని పణంగా పెట్టారని పార్థసారథి మండిపడ్డారు. కల్తీ మద్యం తాగి ఎంతోమంది అనారోగ్యం పాలయ్యారని, ప్రాణాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం తమ కూటమి ప్రభుత్వం మద్యం విక్రయాల్లో నాణ్యతకు, పారదర్శకతకు పెద్దపీట వేస్తోందని తెలిపారు. గౌడ సామాజిక వర్గానికి 10 శాతం దుకాణాలు కేటాయించామని, 'ఏపీ ఎక్సైజ్ సురక్ష' యాప్ ద్వారా నాణ్యతను పర్యవేక్షిస్తున్నామని చెప్పారు. 13 రకాల పరీక్షల తర్వాతే మద్యాన్ని అమ్ముతున్నామని, దుకాణాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి అక్రమాలకు తావులేకుండా చూస్తున్నామని వివరించారు. మద్యం కుంభకోణంపై వెల్లువెత్తుతున్న ఆరోపణలపై జగన్ రెడ్డి తన మౌనాన్ని వీడి, ప్రజలకు వాస్తవాలు చెప్పాలని పార్థసారథి పునరుద్ఘాటించారు.

# విద్యాశాఖలో రాజకీయాలకు చోటులేదు

క్లాస్‌రూమ్ నుంచే సమాజంలో మార్పు సాధ్యమని, విద్యార్థులకు చదువుతో పాటు నైతిక విలువలు నేర్పించాల్సిన అవసరం ఉందన్నారు రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్. సాంకేతికతకు భారతీయ విలువలు జోడిస్తే ప్రపంచ విజేతలుగా ఎదగవచ్చని చెప్పారు. విద్యాశాఖలో రాజకీయాలకు చోటు లేకుండా 'నో పాలిటిక్స్ ఇన్ స్కూల్స్' విధానాన్ని అమలు చేస్తున్నామని మంత్రి తెలిపారు.

కాకినాడ జిల్లాలో మంత్రి లోకేశ్ పర్యటించారు. కాకినాడ రూరల్ తిమ్మాపురంలోని ఆకుండి లక్ష్మీ స్మారక గోశాలలో నిర్వహించిన భారతీయం కార్యక్రమంలో మంత్రి నారా లోకేశ్ పాల్గొనడానికి వచ్చిన లోకేశ్?కి ప్రముఖ ప్రవచనకర్త, ఏపీ ప్రభుత్వ నైతిక విలువల సలహాదారు చాగంటి కోటేశ్వరరావు, రాజ్యసభ సభ్యుడు సానా సతీష్‌బాబు, ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ, పెద్దాపురం ఎమ్మెల్యే చిన్నరాజప్ప, కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ, కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఘన స్వాగతం పలికారు.

విద్యార్థులు ఆలపించిన వందేమాతరం గేయంతో కార్యక్రమం ప్రారంభమైంది. విద్యార్థులను మంత్రి నారా లోకేశ్ ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. మహాత్మా గాంధీ, నెహ్రూ, సర్దార్ పటేల్, లాల్‌బహదూర్ శాస్త్రి, అంబేద్కర్, అబ్దుల్ కలామ్, విశ్వేశ్వరయ్య తదితరుల పాత్రలను విద్యార్థులు ప్రదర్శించారు. వారి దేశభక్తి సందేశాలు ఆకట్టుకున్నాయి. చాగంటి కోటేశ్వరరావు విద్యార్థులకు నైతిక విలువలు, దేశభక్తిపై సందేశం ఇచ్చారు. అనంతరం మంత్రి నారా లోకేశ్ విద్యార్థులతో ముచ్చటించారు. లోకేశ్ తన అనుభవాలను విద్యార్థులతో పంచుకున్నారు. దేశభక్తి, త్యాగధనుల స్ఫూర్తి, విలువల విద్యపై విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు.

సాంకేతికతకు భారతీయ విలువలు తోడైతే, ప్రపంచ విజేతలుగా ఎదగొచ్చని పిల్లల్లో చిన్నప్పటి నుంచే పెద్దలను, మహిళలను గౌరవించడం గెలుపు, ఓటములను సమానంగా స్వీకరించడం నేర్పించాలని మంత్రి లోకేశ్ అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టిన సంస్కరణలను ప్రస్తావించిన మంత్రి లోకేశ్ ఈ ఏడాది లక్షా పది వేల మంది విద్యార్థులు ప్రైవేట్ నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో చేరారని, ఇంటర్‌లోనూ పది వేల




అడ్మిషన్లు పెరిగాయన్నారు. విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సహకారంతో ఈ ఫలితాలు సాధ్యమయ్యాయని చెప్పారు. నైతిక విలువలు కూడా తోడైతే ఏపీ మోడల్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ దేశంలోనే ప్రత్యేకంగా నిలుస్తుందన్నారు.

**నో పాలిటిక్స్ ఇన్ స్కూల్స్**

విద్యాశాఖలో రాజకీయాలకు చోటు లేకుండా 'నో పాలిటిక్స్ ఇన్ స్కూల్స్' విధానాన్ని అమలు చేస్తున్నామని మంత్రి లోకేశ్ తెలిపారు. యూనిఫాం, పుస్తకాలు, బ్యాగులు, బెల్టులు, షూస్‌లో రాజకీయ పార్టీ రంగులు లేకుండా చర్యలు తీసుకున్నామని చెప్పారు. సమాజంలో మార్పు క్లాస్‌రూమ్ నుంచే ప్రారంభమవుతుందని ప్రభుత్వం తీసుకునే ప్రతి నిర్ణయం విద్యార్థి కేంద్రంగా ఉండాలన్నారు.

'ఏఐ, రోబోటిక్స్ గురించి మాట్లాడుతున్నాం వాటికి భారతీయం, నైతిక విలువలు తోడవ్వాలి' అని అప్పుడే మనం ప్రపంచ విజేతలుగా ఎదుగుతామని లోకేశ్ చెప్పారు. చిన్నచిన్న సమస్యలకు కుంగిపోకుండా ఎదురొడ్డి నిలవాలని విద్యార్థులకు మంత్రి సూచించారు. మార్కులు తక్కువ వచ్చాయని, అనుకున్నది సాధించలేకపోయామని తీవ్రమైన నిర్ణయాలు తీసుకోవద్దని చెప్పారు. ఇంట్లో చెప్పుకోలేని సమస్యలు ఉంటే ఉపాధ్యాయులతో పంచుకోవాలని సూచించారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల త్యాగాలను గుర్తుంచుకుని వారు గర్వపడేలా ఎదగాలని పిలుపునిచ్చారు.

"విద్య వల్ల సమాజంలో మార్పు తీసుకురావచ్చు. నాకు విద్యాశాఖను ఇవ్వాలని సీఎంను కోరాను. విద్య, ప్రభుత్వ స్కూళ్లంటే సీఎంకు చాలా ఇష్టం. విద్యావ్యవస్థ రాజకీయాలకు దూరంగా ఉండాలి. గతంలో బాపట్లలో జరిగిన మెగా పీటీఎంకు సీఎం వచ్చారు. నాడు పిల్లలకు పెట్టే భోజనమే సీఎంకు వడ్డించారు. ఈ భోజనం క్వాంటిటీ సరిపోదు, పెంచాలని సీఎం చెప్పారు. ఎక్కడా లేని విధంగా ఏపీలోని ప్రభుత్వ స్కూళ్లలో అడ్మిషన్లు పెరిగాయి. ఓర్పు, సహనం, నైతిక విలువలు మనకు చాలా అవసరం. దేశం కోసం ఆలోచించాలి, దేశం కోసం త్యాగం చేయాలి." – నారా లోకేశ్, విద్యాశాఖ మంత్రి

**సక్సెస్‌కు షార్ట్‌కట్ ఉండదు**

సక్సెస్‌కు షార్ట్‌కట్ ఉండదని హార్డ్‌వర్క్‌తోనే మంచి స్థాయికి వెళ్లగలమని లోకేశ్ అన్నారు. గెలుపు, ఓటమి రెండింటినీ సమానంగా తీసుకోవాలని తల్లిదండ్రులు తలదించుకునేలా కాకుండా తలెత్తుకునేలా చేయాలన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని ప్రముఖ ప్రవచన కర్త, ప్రభుత్వ సలహాదారుడు చాగంటి కోటేశ్వరరావు అన్నారు. దేశ స్వాతంత్ర్యం గత చరిత్ర మాత్రమే కాదని అది భారతీయుల వారసత్వ సంపద అని తెలిపారు. స్వాతంత్ర్య సమరయోధులు నడయాడిన ప్రదేశాలను సందర్శించడం ద్వారా పిల్లల్లో దేశభక్తి మరింత పెరుగుతుందని చెప్పారు.

స్వాతంత్ర్య పోరాటం గత చరిత్ర కాదు మన భారతీయుల వారసత్వ సంపద అని చాగంటి కోటేశ్వరరావు అన్నారు. ఎందరో మహనీయులు తమ జీవితాలను త్యాగం చేసి మనకు స్వేచ్ఛను అందించారన్నారు. ఆ త్యాగాల విలువను తెలుసుకుని భావితరాలకు అందించాలన్నారు. గాంధీ నుంచి అంబేద్కర్ వరకు ప్రకాశం పంతులు నుంచి పొట్టి శ్రీరాములు వరకు దేశం కోసం జీవితాలను అంకితం చేసిన మహనీయుల చరిత్రను పిల్లలకు తెలియజేయాలని చాగంటి కోటేశ్వరరావు సూచించారు.

దేశభక్తి అంటే కేవలం జాతీయ జెండాను ఎగురవేయడం మాత్రమే కాదని స్వేచ్ఛ వెనుక ఉన్న త్యాగాలను గుర్తుంచుకోవడమని చాగంటి కోటేశ్వరరావు అన్నారు. విద్యార్థుల్లో దేశభక్తి నైతిక విలువలు చరిత్ర పట్ల గౌరవం పెంపొందించేందుకు నిర్వహించిన భారతీయం కార్యక్రమం త్యాగధనుల స్ఫూర్తిని మరోసారి గుర్తుచేసింది.

## ఎన్నిక ఏదైనా... "కాషాయం" కచ్చితంగా పోటీ..!!

-మొదటిపేజీ తరువాయి

జరిగిన సమావేశంలో జీఎం శేఖర్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం తో కలిసి జిల్లాలో అన్ని చోట్ల గెలుపు కి కృషి చేస్తామని తెలిపారు. గ్రామ స్థాయి నుంచి బీజేపీ పార్టీ బలోపేతానికి పాటు పడతామన్నారు. పెనుకొండ మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ పోటీ చేస్తుందన్నారు. ప్రతి ఎన్నికల్లోనూ బీజేపీ కార్యకర్తలు పోటీకి సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. యువ నాయకుడు పార్థసారథిరెడ్డి ఆధ్వర్యంలో 150 కుటుంబాలు బీజేపీ లోకి రావడం శుభ పరిణామం అన్నారు. పార్థ బీజేపీ లోకి చేరాక సోమందేపల్లి లో చాలామంది బీజేపీ వైపు మొగ్గు చూపుతున్నారని తెలిపారు. పార్థ లాంటి యువకుడు బీజేపీ కి అవసరం అన్నారు. మహిళలు, యువకులు పార్టీ వైపు మొగ్గు చూపుతున్నారని అశాభావం వ్యక్తం చేశారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ అమలు చేస్తున్న ప్రతి సంక్షేమ పథకం ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు అంజినప్ప, సోమశేఖర్, బాలగోపాల్, నిమ్మకాయల ప్రసాద్, నాయకులు పూజారి సురేష్, దాసరి శ్రీనివాసులు, తల్లం సతీష్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆమె పేరే "నిరీక్షణ"... ఉద్యోగానికీ "నిరీక్షణే"..!!

**వివక్షత శాపమై..... ఆయా పోస్ట్ కై దళిత మహిళ "నిరీక్షణ"..!!**

**వివక్షతకు గురై విధులకు దూరమైన అంగన్వాడి ఆయా.**

**9 మాసాలుగా మూతపడిన కొత్తూరు అంగన్వాడీ కేంద్రం..**

**కొత్తూరు గ్రామపంచాయతీలో పేరు మోసిన రాజకీయ నాయకులు ఉన్నా పరిష్కారంకాని "వివక్షత" వివాదం.**

**ఆయా "నిరీక్షణ"అందరి కాళ్ళు పట్టుకున్నా, కనికరించని అధికారులు, గ్రామ పెద్దలు.**

**దళిత మహిళ ఆయా "నిరీక్షణ" చేతుల మీదుగా ఆహార పదార్థాలు ముట్టుకోమన్న గ్రామస్తులు**








**కళ్యాణదుర్గం సెప్టెంబర్ 20 తెలుగు స్వరం.** దేశానికి స్వాతంత్రం వచ్చి 80 సంవత్సరాలు గడిచిపోయిన మారుమూల గ్రామాలలో ఇంకా కుల వివక్షత కొనసాగుతూనే ఉంది. దళితుల జీవితాలు వివక్షతకు గురై అగ్రవర్ణాలు ఆధిపత్యంలో నలిగిపో తున్నాయి. ప్రపంచ మేధావి డాక్టర్ బాబా అంబేద్కర్ అంటరానితనం, కుల వివక్షత రూపుమాపాలని అందరికీ సమానంగా జీవించే హక్కు కల్పించేందుకు రచించిన రాజ్యాంగం ప్రభుత్వాలు అమలు చేస్తుంటే ఆచరణలో మాత్రం ఇంకా గ్రామాల్లో అంటరానితనం వివక్షత రాజ్యమేలుతూనే ఉన్నాయనడానికి కళ్యాణదుర్గం మండలం కొత్తూరు గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో పనిచేస్తున్న దళిత మహిళ ఆయా నిరీక్షణ ఉదంతం అర్థం పడుతోంది. ఆయా నిరీక్షణ అంటరాని కులానికి చెందిందని, ఆమె చేతుల మీదుగా అంగన్వాడీ కేంద్ర పిల్లలకు ఆహార పదార్థాలు వడ్డిస్తే వినలేమని గ్రామంలోని కొందరు అడ్డు చెప్పడంతో 9 మాసాలుగా అంగన్వాడీ కేంద్రం మూతపడింది. అధికారులు రాజకీయ నాయకులు చివరకు జిల్లా ఉన్నతాధికారులకు కాళ్ళ వేళ్ళ పడిన సమస్యను పరిష్కరించేందుకు ఎవరు సాహసించకపోవడమే అంటరానితనం కుల వివక్షత పెంచి పోషించబడు తోందనడానికి నిదర్శనంగా నిలుస్తోంది. కొత్తూరు గ్రామపంచాయతీ కేంద్రంలో రెండు అంగన్వాడీ కేంద్రాలు నిర్వహించబడుతున్నాయి. అంగన్వాడీ కేంద్రం -1 బీసీ కాలనీలోనూ, అంగన్వాడీ కేంద్రం -2 ఎస్సీ కాలనీ లోను నిర్వహించబడుతున్నాయి. ఐదు సంవత్సరాల క్రితం ప్రభుత్వం విడుదల చేసిన నోటిఫికేషన్ ఆధారంగా బీసీ కాలనీలోని అంగన్వాడీ కేంద్రం ఆయా పోస్ట్ ఎస్సీలకు రిజర్వుడు కావడంతో దళిత మహిళ స్థానికురాలు నిరీక్షణ దరఖాస్తు చేసుకొని ఆయా పోస్టుకు ఎంపికైంది. 30 మంది పిల్లలు ఉన్న అంగన్ వాడి కేంద్రం-1లో బీసీ వర్గానికి చెందిన సీతక్క అంగన్వాడీ కార్యకర్తగా,ఆయాగా నిరీక్షణ అంగన్వాడీ కేంద్రాన్ని ఎలాంటి సమస్యలు లేకుండా

నిర్వహిస్తున్నారు. ప్రభుత్వం మారిన తర్వాత బీసీ కాలనీలో ఉన్న అంగన్వాడీ కేంద్రాల్లో ఎస్సీకి రిజర్వు అయిన అంగన్వాడి పోస్ట్ ను రద్దు చేయించి బీసీలకు ఇవ్వాలని కోణంలో రాజకీయ నాయకులు ప్రయత్నించడం కుల వివక్షత వివాదానికి పునాదివేసింది. ప్రమాదానికి గురైన భర్త ఏసన్న సంపాదించలేని స్థితిలో చిన్న కొట్టు పెట్టుకుని ముగ్గురు పిల్లలను భర్తను పోషించుకునేందుకు ఆయా నిరీక్షణ కుటుంబం కుల వివక్షత కారణంగా వీధిన పడింది. ఆయా ఉద్యోగాన్ని తన నుండి దూరం చేసేందుకు కొందరు కుట్ర పన్నుతున్నారని ఆయా నిరీక్షణ వాపోతోంది. తాను దళిత కుటుంబంలో పుట్టడం నేరమా..? అంటూ సమాజాన్ని ప్రశ్నిస్తోంది. కుల వివక్షతతో తనకున్న జీవనోపాధి ఆయా ఉద్యోగాన్ని రద్దు చేయించేందుకు కుట్ర జరుగుతోందని విలపిస్తోంది. బీసీ కాలనీలో ఉన్న అంగన్వాడీ కేంద్ర పిల్లలను ఎస్సీ కాలనీలో ఉన్న ఎస్సీ అంగన్వాడీ కార్యకర్త ఎస్సి అంగనవాడి ఆయా ఉన్న కేంద్రంలో విలీనం చేయడం కులవివక్షత కాదా అని కొందరు గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. 9 మాసాలుగా అంగన్వాడీ కేంద్రం -1 ఆయా నిరీక్షణ పోరాటం చేస్తూ ఆయా పదవిని రక్షించుకునేందుకు నిరీక్షిస్తోంది. ఐసిడిఎస్ సిడిపిఓ పిడిలతోపాటు ఆర్డీవోకు వినతి పత్రాలు అందజేసిన ఎవరు స్పందించలేదని నిరీక్షణ చెబుతున్నారు. గ్రామ పెద్దలపై నెపం మోపి సిడిపిఓ, పిడిలు చేతులు ఎత్తేస్తున్నారని వాపోతోంది. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ స్థానిక ఎమ్మెల్యే జోక్యం చేసుకొని తనకు న్యాయం చేయాలని, ముగ్గురు పిల్లలతో కుటుంబాన్ని పోషించుకుందేందుకు సహకరించాలని అభ్యర్థిస్తోంది.

ఎమ్మార్పీఎస్ తాలూకా అధ్యక్షులు లక్ష్మణమూర్తి :-

సమంజంలో జీవన విధానంలో అనేక మార్పులు చోటు చేసుకుంటున్న ఇంకా కుల వివక్షత కారణంగా బడుగుల జీవితాలు బుగ్గిపాలు కావడం దురదృష్టకరమని ఎమ్మార్పీఎస్ తాలూకా అధ్యక్షులు లక్ష్మణమూర్తి పేర్కొన్నారు. ఆయా నిరీక్షణకు న్యాయం చేసేదాకా పోరాటం చేస్తామని అన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు అంటరానితనాన్ని, కుల వివక్షతను నిర్మూలించేందుకు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఆయా నిరీక్షణకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ రెండూ ముఖ్యమే

-మొదటిపేజీ తరువాయి

"కాంక్రీట్ జంగిల్స్ నుంచి పర్యావరణ హిత నిర్మాణాల గురించి అందరూ ఆలోచించాలి. అభివృద్ధి ఆగకూడదు, అదే సమయంలో పర్యావరణానికి గాయం చేయకూడదు. ఈ రెండింటినీ సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలి" అని ఆయన సూచించారు. దశాబ్దాలుగా నగరాల విస్తరణ 'గ్రే ఇన్‌ఫ్రాస్ట్రక్చర్' ఆధారంగా జరిగిందని, ఇప్పుడు గ్రీన్ గ్రోత్, సర్క్యులర్ గ్రోత్, రీజెనరేటివ్ గ్రోత్ వంటి విధానాలు అత్యవసరమని పేర్కొన్నారు. వనరులను అధికంగా వాడే భవనాలు కాకుండా, తెలివిగా వినియోగించుకునే నిర్మాణాలను చేపట్టాలని ఉద్బోధించారు. ప్రస్తుతం ఎదుర్కొంటున్న పర్యావరణ సమస్యలను దృష్టిలో ఉంచుకునే 'ది ఎర్త్ సెంటర్' నిర్మాణం జరిగిందని, ఇలాంటి భవనాలకే భవిష్యత్తు ఉంటుందని చంద్రబాబు ప్రశంసించారు. ప్రకృతి, సాంకేతికత, ఆధునిక పని వాతావరణాన్ని సమన్వయం చేస్తూ, రీ-సైకిల్ చేసిన టెర్రకోట వంటి పదార్థాలతో ఈ భవనాన్ని నిర్మించడం అభినందనీయమని అన్నారు.

## నూతన వధూవరులకు మంత్రి సవితమ్మ ఆశీస్సులు



**పెనుకొండ సెప్టెంబర్ 20 తెలుగు స్వరం:** పట్టణంలోని గోల్డెన్ ఎంపైర్ ఫంక్షన్ హాల్‌లో పెనుకొండ మండలం కురుబవాండ్లపల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకుడు చిన్నపోతన్న కుమారుడి వివాహ వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ వివాహ వేడుకకు రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత, జౌళి శాఖల మంత్రి సవితమ్మ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేసి, వారి వైవాహిక జీవితం సుఖసంతోషాలతో సాగాలని ఆకాంక్షించారు. మంత్రి రాకతో వివాహ వేడుకలో సందడి నెలకొంది. కుటుంబ సభ్యులు, బంధువులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీమంతం వేడుకలో పాల్గొన్న ఎంపీ పార్థసారధి



**పెనుకొండ సెప్టెంబర్ 20 తెలుగు స్వరం:** పెనుకొండ నియోజకవర్గం రొద్దం మండలం బొక్సంపల్లి గ్రామానికి చెందిన పెయింట్ రవి కుమార్తె శ్రీమంతం వేడుకకు హిందూపురం పార్లమెంట్ సభ్యులు బీకే పార్థసారథి, యువ నాయకుడు బీకే సాయి కళ్యాణ్ హాజరయ్యారు. పెనుకొండ పట్టణంలోని ఎన్ గ్రాండ్ కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించిన ఈ వేడుకలో పాల్గొన్న వారు కుటుంబ సభ్యులను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. శుభకార్యానికి హాజరైన అతిథులతో కలిసి కొద్దిసేపు ఆత్మీయంగా గడిపారు. ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక నాయకులు, కార్యకర్తలు, బంధువులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## గృహప్రవేశ వేడుకలో పాల్గొన్న ఎంపీ బీకే పార్థసారథి



**పెనుకొండ సెప్టెంబర్ 20 తెలుగు స్వరం:** మండలంలోని మావటూరు పంచాయతీ సుద్దబట్లపల్లి గ్రామానికి చెందిన శివారెడ్డి నూతన గృహప్రవేశ కార్యక్రమానికి హిందూపురం పార్లమెంట్ సభ్యులు బీకే పార్థసారథి, యువ నాయకుడు బీకే సాయి కళ్యాణ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన గృహంలోకి ప్రవేశించిన శివారెడ్డి కుటుంబ సభ్యులను వారు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కుటుంబ సభ్యులతో ఆత్మీయంగా ముచ్చటించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## నామకరణ వేడుకకు ఎంపీ బీకే పార్థసారథి హాజరు



**రొద్దం సెప్టెంబర్ 20 తెలుగు స్వరం:** రొద్దం మండలంలోని కలిపి మరువపల్లి మాజీ సర్పంచ్ గోరప్ప మనవడి నామకరణ వేడుకకు హిందూపురం పార్లమెంటు సభ్యులు బీకే పార్థసారథి, యువ నాయకుడు బీకే సాయి కళ్యాణ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా చిన్నారిని ఆశీర్వదించి, కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం గ్రామ నాయకులు, పెద్దలు, కార్యకర్తలతో ఆత్మీయంగా ముచ్చటించారు. కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## నిమజ్జన వీడ్కోలు విచ్చేసిన భక్తులకు..కందికుంట విందు భోజనం.

.... దేవరచెరువు వద్ద జరుగుతున్న గణనాథుని నిమజ్జనానికి హాజరైన భక్తులకు ఎమ్మెల్యే చొరవతోప్రత్యేక ఏర్పాట్లు ...



**కదిరి, నంబులపూలకుంట, తెలుగు స్వరం (బ్యూరో)** కదిరి పట్టణంలోని కొలువుదీరిన గణనాథుని విగ్రహాల నిమజ్జనం ఏర్పాట్లను కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ దేవర చెరువు వద్ద చక్కగా వసతులు కల్పించి నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా ముగించారు. భక్తుల సౌకర్యార్థం ప్రత్యేకంగా జర్మన్ టెంట్లు ఏర్పాటు చేసి, ఎలాంటి ఇబ్బందులు లేకుండా సౌకర్యవంతమైన వాతావరణంలో రుచికరమైన విందు భోజనాలను ఏర్పాటు చేశారు. భక్తులతో పాటు నిమజ్జన కార్యక్రమంలో విధులు నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బందికి కూడా ప్రత్యేకంగా భోజన సదుపాయం కల్పించారు.
వినాయక నిమజ్జనం కోసం దేవరచెరువు వద్దకు వచ్చిన భక్తులకు ఎమ్మెల్యే చేసిన ఏర్పాట్లనుఅభినందించారు పెద్ద ఎత్తున తరలివచ్చిన భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు చేసి భోజనాలు అందించడం చాలా సంతోషంగా ఉందని ఇటువంటి కార్యక్రమాన్ని ఎన్నడూ చూడలేదని భక్తులు ఆనందం వ్యక్తం చేశారు. నిమజ్జన కార్యక్రమంలోభక్తుల సౌకర్యం, భద్రతకు ప్రాధాన్యతనిస్తూ నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా జరిగేలా అవసరమైన అన్ని ఏర్పాట్లను సమన్వయంతో చేపట్టారు. భక్తులకు సేవ చేయడం ద్వారా వినాయకుని ఆశీస్సులు పొందడం ఎంతో ఆనందంగా ఉందని నిర్వాహకులు తెలిపారు.

## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులు లింగప్ప కు ఘన సన్మానం..



**అమరాపురం సెప్టెంబర్ 20 తెలుగు స్వరం.** విద్యాభివృద్ధికి కృషి చేస్తూ జాతి అభ్యున్నతికి ఎమ్మార్పీఎస్ వారికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తూ అమరాపురం మండలం గౌడ కుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆంగ్ల భాష ఉపాధ్యాయులుగా పనిచేయుచున్న లింగప్ప కి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు రావడం జరిగింది.ఈ సందర్భంగా ఆంధ్ర ప్రదేశ్ మాదిగ ఉద్యోగుల సమాఖ్య( ఎం ఈ ఎఫ్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కె .భూతన్న మరియు మాజీ ఎం ఈ ఎఫ్ జిల్లా కార్యదర్శి (గత 15 సంవత్సరాలుగా ఎం ఈ ఎఫ్ మడకశిరతాలూకాఅధ్యక్షులుగాపనిచేసిన) వియన్ మాలింగప్ప డాక్టర్ రంగస్వామి డాక్టర్ అనిల్ భార్గవ్ చంద్రప్ప కదురన్న సురేష్ రవికుమార్ కిరణ్ కుమార్ యంజేరప్ప శివలింగప్ప మంజునాథ్ లింగరాజు రమేష్ మరియు రిటైర్డ్ ఉపాధ్యాయులు కృష్ణమూర్తితదితరులు కలిసి సంయుక్తంగా ఈ శుభ సందర్భంలో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడు లింగప్ప ని సన్మానించారు.

## ఎలక్షన్ ఏకపక్షం చేద్దాం..!!

**సోమందేపల్లి టిడిపి నేతలతో మంత్రి సవితమ్మ.**

**అభివృద్ధికి నిధులు కొదతలేదు.. అన్ని గ్రామాలు అభివృద్ధి చేసుకుందాం.**



**పెనుగొండ సెప్టెంబర్ 20 తెలుగు స్వరం.** పెనుకొండ క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత, జౌళి శాఖల మంత్రి ఎస్. సవితమ్మ సోమందేపల్లి మండల అభివృద్ధిపై సమీక్ష నిర్వహించారు.చాలకూరు, పందిపర్తి, గుడిపల్లి, కేతగానిచెరువు, బ్రహ్మసముద్రం పంచాయతీల ప్రజాప్రతినిధులు, నాయకులతో సమావేశమై గ్రామాల్లోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు.తాగునీరు, సీసీ రోడ్లు, డ్రైనేజీ, వీధి దీపాలు తదితర మౌలిక వసతులపై చర్చించారు. సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.ప్రతి పంచాయతీ అభివృద్ధికి సమాన ప్రాధాన్యత ఇస్తామని, స్థానిక సంస్థ ఎన్నికల్లో అందరూ సమిష్టి గా కృషి చేసి కూటమి అభ్యర్థులను గెలిపించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆయా పంచాయతీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు...

## పాకిస్తాన్ లో పెట్రోల్ 384.34, డీజిల్ ధర 415.83

**ఇస్లామాబాద్ :** పశ్చిమాసియాలో రోజురోజుకూ పెరుగుతున్న ఉద్రిక్తతల నేపథ్యంలో ఇంధనాన్ని ఆదా చేసేందుకు పాకిస్థాన్ పొదుపు చర్యలను ప్రకటించింది. ఈ ఏడాది పాక్ ఇలాంటి నిర్ణయం తీసుకోవడం ఇది రెండోసారి. పాకిస్థాన్ మంత్రివర్గం ఆమోదించిన ఈ నిబంధనలు మూడు నెలల పాటు అమలులో ఉంటాయి. ఈ వారంలోనే పాకిస్థాన్ ప్రభుత్వం లీటర్ పెట్రోల్‌పై పీకేఆర్ 4.10, హై-స్పీడ్ డీజిల్‌పై పీకేఆర్ 6.41 చొప్పున ధరలను పెంచింది. దీంతో పెట్రోల్ ధర పీకేఆర్ 384.34కు, డీజిల్ ధర పీకేఆర్ 415.83కు చేరాయి.హార్ముజ్, బాబ్-ఎల్-మండేబ్ జలసంధుల వద్ద భద్రతా పరిస్థితులు క్షీణించడం వల్ల చమురు సరఫరాకు అంతరాయం కలగొచ్చని అధికారికంగా హెచ్చరిస్తూనే

## శుభకార్యాల్లో వైసిపి నేతలు.

....నామకరణ వేడుకలో వైసీపీ నేతలు ఈరలక్కప్ప.జీవి శివకుమార్.



**అమరాపురం సెప్టెంబర్ 20, తెలుగు స్వరం :** నియోజకవర్గంలో గుడిబండ మండల పరిధిలోని మోపురు గుండు గ్రామానికి చెందిన పాత లింగేశ్వర దేవస్థానం సింగేపల్లిలోని కరేలింగప్ప కూతురి నామకరణ సందర్భంగా నియోజకవర్గ వైఎస్ఆర్సిపి సమన్వయకర్త ఈరలక్కప్ప, మరియు జిల్లా ప్రధాన కార్యదర్శి జిబి శివకుమార్ పాల్గొని ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అశ్వర్థ, వారి కుటుంబాన్ని గుడిబండ వైఎస్ఆర్సిపి నాయకులు భోజరాజు ముఖ్య నాయకులు కార్యకర్తలు, పాత్రికేయుల సంఘం వారు హాజరవడం జరిగింది. వారి కుటుంబాన్ని ఆశీర్వదించగా ఆ కుటుంబ సభ్యులు వీరందరినీ ఘనంగా శాలువా పూలమాలలతో సన్మానించారు.

## అమరాపురం.....హై స్కూల్ స్థలం కబ్జా కాకుండా చూడండి.

స్థలదాత బావాజీ లక్ష్మణ్ దాస్ పేరు పెట్టాలి.

వైకాపా నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఉప్పార్లపల్లి శివన్న.



**అమరాపురం సెప్టెంబర్ 20, తెలుగు స్వరం.** అమరాపురం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలకు దాత కేటాయించిన స్థలాలను కబ్జాకు గురి కాకుండా సంబంధిత ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని తీసుకోవాలని, మరియు స్థలం ఇచ్చిన బాలాజీ లక్ష్మణ్ దాస్ పేరు పెట్టాలని వైఎస్సార్‌సీపీ మడకశిర నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు ఉప్పార్లపల్లి శివన్న కోరారు. అందులో ప్రధానంగా మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు సంబంధించిన సుమారు 9 ఎకరాల 38 సెంట్ల భూమిని పాఠశాలల అవసరాల కోసం దానం చేసిన స్థలదాత బావాజీ లక్ష్మణ్ దాస్ సేవలను గుర్తించి, పాఠశాలకు ఆయన పేరును పెట్టాలని ఆయన కోరారు.విద్యాభివృద్ధి కోసం తన విలువైన భూమిని దానం చేసిన స్థలదాత బావాజీ లక్ష్మణ్ దాస్‌ను ప్రభుత్వం, అధికారులు, ప్రజలు ఎప్పటికీ గుర్తుంచుకునే విధంగా పాఠశాలకు ఆయన పేరు పెట్టడం సముచితమని అన్నారు. దాతల సేవలను గుర్తించడం ద్వారా భవిష్యత్ తరాలకు కూడా సేవా స్ఫూర్తి కలుగుతుందని పేర్కొన్నారు.అదేవిధంగా పాఠశాలలకు కేటాయించిన భూమిపై ఎలాంటి ఆక్రమణలు జరగకుండా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని, స్థలాన్ని పూర్తిస్థాయిలో సర్వే చేసి హద్దులను నిర్ధారించాలని డిమాండ్ చేశారు. పాఠశాలల భవిష్యత్ అవసరాలు, విద్యార్థులకు క్రీడా మైదానాలు, అదనపు తరగతి గదులు తదితర మౌలిక వసతుల కోసం ఈ స్థలం ఎంతో అవసరమని తెలిపారు.స్థలదాత బావాజీ లక్ష్మణ్ దాస్ పేరును పాఠశాలకు పెట్టడంతో పాటు, పాఠశాలల స్థలాన్ని శాశ్వతంగా పరిరక్షించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని అయన డిమాండ్ చేశారు. అందులో నేను కూడా ఆ పాఠశాలలో చదివి పూర్వ విద్యార్థి అని గుర్తు చేశారు.

## గణనాథుని నిమజ్జన పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కందికుంటవెంకటప్రసాద్....

**గణనాథుని రథం లాగి నిమజ్జనం వీడ్కోలు పలికిన ఎమ్మెల్యే కందికుంట....**



**నంబులపూలకుంట, కదిరి సెప్టెంబర్ 20 (బ్యూరో)** కదిరి పట్టణంలో కొలువుదీరిన గణనాథుని నిమజ్జన కార్యక్రమంలో కదిరి నియోజకవర్గ శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ ఆదివారంపాల్గొన్నారు. సందర్భంగా శ్రీ ఖాద్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయ ప్రాంగణంలోని వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించి, గణనాథుని ఆశీస్సులు పొందారు.అనంతరం భక్తులు, ఉత్సవ కమిటీ సభ్యులు, కూటమి నాయకులు, కార్యకర్తలతో కలిసి గణనాథుని నిమజ్జనం తరలించారు. నిమజ్జన రథంను ఎమ్మెల్యే లాగి గణనాధికి వీడ్కోలు పలికారు. దీంతో భక్తిశ్రద్ధలతో నిర్వహించిన ఈ గణనాథుని నిమజ్జన శోభాయాత్రలో పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఎంఎస్ పార్థసారథి ,ఆర్డీవో ఆవుల కళావతి ,డీఎస్పీ శివనారాయణస్వామి పట్టణ అధ్యక్షులు డైమండ్ ఇర్ఫాన్, ఉత్సవ కమిటీ సభ్యులు, బీజేపీ నాయకులు కేశవరెడ్డి, కృష్ణమోహన్ నాయుడు, కూటమి నాయకులు, కార్యకర్తలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ నాయకుల కుటుంబ వేడుకల్లో పాల్గొన్న గుండుమల తిప్పేస్వామి.





**అమరాపురం సెప్టెంబర్ 20, తెలుగు స్వరం,** అమరాపురం మండలం బసవనపల్లి పంచాయతీ ఆరోనాహళ్లి గ్రామంలో టీడీపీ నాయకులు ఈశ్వరప్ప గృహప్రవేశ వేడుకలో టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యులు డాక్టర్ శ్రీనివాస్ మూర్తి పాల్గొని, ఈశ్వరప్ప కుటుంబ సభ్యులను ఆశీర్వదించారు. అనంతరం మడకశిర పట్టణం యాదవ కళ్యాణమంటపంలో జరిగిన రాష్ట్ర మైనారిటీ డైరెక్టర్ భక్తర్ సోదరుడు సోయబ్,కుమార్తెల వేడుకలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసి, వారి కుటుంబంతో ఆత్మీయంగా మమేకమయ్యారు

Printed, Pulished, Owned by BEEREA ESWARAYYA & Printed at M/S ESWAR Offset Printers D.No. 1-1756, Chowdeswary Colony, Gorantla, Sri Sathya Sai (Dt)A.P.
RNI No: APTEL /25/A5612 & Published at D.No. 1-1756, Chowdeswary Colony, Gorantla, Sri Sathya Sai (Dt)A.P. Editor B. ESWARAYYA Cell :9490860881